కోళ్లండీ, కోళ్లు...




పోలీ




ఊళ్లో అందరి కంటే మంచి కోడి గోపీకి ఉంది.







గోపీ దోస్తులకు రకరకాల జంతువులు ఉన్నాయి.




సోమవారం నాడు ఆదీ వాళ్ల ఆవు ఒక దూడను ఈనింది.



గోపీ కోడి ఒక గుడ్డు పెట్టింది.



మంగళవారం నాడు రంగా వాళ్ల గొర్రె రెండు పిల్లలను పెట్టింది.



గోపీ కోడి రెండవ గుడ్డు పెట్టింది.

బుధవారం నాడు ఆశా వాళ్ల మేక మూడు పిల్లలను పెట్టింది.






గోపీ కోడి మూడవ గుడ్డు పెట్టింది.





గురువారం నాడు అదితి వాళ్ల పిల్లి నాలుగు పిల్లలను పెట్టింది.



గోపీ కోడి నాల్గవ గుడ్డు పెట్టింది.


శుక్రవారం నాడు రాము వాళ్ల కుక్క అయిదు పిల్లలను పెట్టింది.





గోపీ కోడి అయిదవ గుడ్డు పెట్టింది.

శనివారం నాడు పాండు వాళ్ల పంది ఆరు పిల్లలను పెట్టింది.



గోపీ కోడి ఆరవ గుడ్డు పెట్టింది.



ఆదివారం నాడు గోపీ కోడి ఏడవ గుడ్డు పెట్టింది. ఇక, ఇద్దరూ కూర్చుని వేచి చూడసాగారు.




వారం రోజులకు ఆది వాళ్ల దూడ పెద్దగా అరిచింది. రంగా వాళ్ల గొర్రె పిల్లలు పరిగెత్తసాగాయి. ఆశా వాళ్ల మేక పిల్లలు గెంతులేస్తున్నాయి.



కానీ...

గోపీ, అతని కోడి ఇంకా కూర్చుని చూస్తూనే ఉన్నారు




రెండు వారాల తరవాత అదితి వాళ్ల పిల్లి పిల్లలు ఒక దాని తోకను మరొకటి పట్టుకోటానికి ప్రయత్నిస్తున్నాయి. రాము వాళ్ల కుక్క పిల్లలు పిల్లి పిల్లల వెంట పడుతున్నాయి. పాండు వాళ్ల పంది పిల్లలు మట్టిలో దొర్లాడుతున్నాయి.

కానీ...

గోపీ, కోడి ఇంకా కూర్చుని వేచి చూస్తూనే ఉన్నారు.

గోపీ స్నేహితులు అతడిని ఏడిపించసాగారు. నాస్తాలోకి కోడి గుడ్లు తినేస్తామని చెప్పారు.




21 రోజులు గడిచిన తరవాత
గోపీ వేచి చూడాల్సిన అవసరం
లేకపోయింది.

అతడి కోడికి కూడా వేచి ఉండే పని అయిపోయింది.
గుడ్ల నుంచి అందమైన ఏడు కోడి పిల్లలు బయటకు
రావటం వాళ్లు చూశారు.





చూస్తుండగానే ఆ ఏడు కోడి పిల్లలు తల్లి
లాగానే చక్కని కోడి పెట్టలు అయ్యాయి.
సంవత్సరానికి అవన్నీ గుడ్లు పెట్టి
పిల్లలను చేశాయి.



ఇప్పుడు గోపీ దగ్గర చాలా కోళ్లు ఉన్నాయి. వాటన్నిటినీ అతడు లెక్కపెట్టను కూడా లెక్క పెట్టలేడు.

మీరు లెక్క పెట్టగలరా?

